కాకాణి అసత్య ఆరోపణలు మానుకో

విశాలాంధ్ర-ముత్తుకూరు : అబద్ధాలు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేసినందుకు గత ఎన్నికల్లో సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలు ఓడించిన మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి ఇంకా బుద్ధి లేకుండా పోతుందని, ఇప్పటికైనా అబద్ధాలు అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, నీలం మల్లికార్జున యాదవులు కాకానిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మండల పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ అదాని కృష్ణపట్నం పోర్టు లో కంటైనర్ టెర్మినల్ వ్యాపారం చెన్నైకి తరలిపోయింది అంటూ సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జనవరి నెలలో చెప్పడం జరిగిందన్నారు. కంటైనర్ వ్యాపారం చెన్నైకు తరలిపోవడం కాకాని గోవర్ధన్ రెడ్డి కంటైనర్ తిరునల్ కు ఆయన రాబడి కోసం టోల్గేట్ ఏర్పాటు చేయడం వల్ల చెన్నైకు వెళ్ళిపోతోందని ఆనాడు సోమిరెడ్డి చెప్పడం జరుగుతున్న రు. అయితే ఎన్నికల ముందు కాకాని గోవర్ధన్ రెడ్డి కంటిన్యూ తరలిపోలేదని నేటికీ వ్యాపార కార్యకలాపాలు జరుగుతున్నాయని చెబుతూ కాళీ కంటైనర్లతో కూడిన నూకను కృష్ణపట్నం పోర్టుకు తీసుకొని వచ్చి అందరికీ చూపించడం జరిగిందన్నారు. అయితే అప్పటికే లైనర్లకు

2

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

సోమవారం 01, జూలై - 2024 4 పేజీలు

ప్రగతి ఛారిటీస్‌కు

రూ.3లక్షల చెక్కు అందజేసిన వేమిరెడ్డి దంపతులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,కోవూరు ఎమ్మెల్యేవేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తమ ఔదార్యం చాటుకున్నారు. నెల్లూరులోని ప్రగతి ఛారిటీస్ సంస్థకు 3 లక్షల విరాళం అందించి ఆదుకున్నారు. ఆదివారం ఛారిటీస్ ఇన్‌ఛార్జి సుబాష్ పలువురు చిన్నారులతో కలిసి నెల్లూరులోని విపిఆర్ నివాసంలోఈ చెక్కును అందుకున్నారు.అనంతరం సుబాష్ మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఏటా ప్రగతి ఛారిటీస్ నిర్వహణకు 3 లక్షల రూపాయలు అందిస్తున్నారని చెప్పారు. 2012 నుంచి ఏటా ఈ విరాళం అందిస్తూ ఆదుకుంటున్నారని వివరించారు. ప్రగతి ఛారిటీస్ ద్వారా మూగ, చెముడు చిన్నారులకు చదువు అందిస్తున్నామన్నారు. అలాగే మెంటల్లీ డిజేబుల్స్ చిన్నారుల బాగోగులు చూసుకుంటున్నట్లు వివరించారు.అలాంటి చిన్నారులున్న ప్రగతి ఛారిటీస్ కువిపిఆర్ దంపతుల ఔదార్యంమరువలేనిదని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులు వేమిరెడ్డి దంపతులకు గులాబీపూలు అందించి కృతజ్ఞతలు తెలియజేశారు.

పండగ వాతావరణంలో పింఛన్ల పంపిణీకి సిద్ధం

జిల్లాలో 313757 మంది లబ్ధిదారులకు రూ. 214.50 కోట్లు పంపిణీ : మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాష్ట్రవ్యాప్తంగా నేటి తెల్లవారు జామున నుండి పండగ వాతావరణంలో సామాజిక పింఛన్ల పంపిణీకి విస్తృత ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరునారాయణ వెల్లడించారు. ఆదివారం సాయంత్రం నెల్లూరు నగరంలోని స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలిసి పింఛన్ల పంపిణీ పై అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో పింఛన్ల పంపిణీకి సంబంధించిన వివరాలనుడిఆర్డి ఎపిడి సాంబశివారెడ్డి ప్రజాప్రతినిధులకు వివరించారు. అనంతరం మంత్రి నారాయణమీడియాతో మాట్లాడుతూ ఉదయం6 గంటలనుండి సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభం కానున్నదని పేర్కొన్నారు. ఒక్క రోజులోనే నూరు శాతం పింఛన్ల పంపిణీ చేయాలని లక్ష్యంతో జిల్లా యంత్రాంగం సమయత్తమైనట్లు ఆయన వివరించారు. మొత్తం రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మందికి పింఛన్లు అందజేయ నున్నట్టు వివరించారు. జిల్లాలో 313757 మంది లబ్ధిదారులకు రూ. 214.50 కోట్లు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీకి కట్టుబడి పింఛన్ల పంపిణీ జరుగుతుందన్నారు. ఎన్నికల ముందు ప్రకటించిన విధంగా 3వేలు ఉన్న సామాజిక పింఛన్లు 4 వేలకు పెంచడమే కాకుండా ప్రకటించిన నాటి నుండి ఏప్రిల్ మేజూన్నెలలకు సంబంధించి వెయ్యి రూపాయలు చొప్పున3వేల రూపాయలతో మొత్తం7000 రూపాయలు ఇవ్వనున్నట్టు మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని, గత ప్రభుత్వ తప్పిదాల వల్ల తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయని మంత్రి పేర్కొన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామన్నారు. 2019ఫిబ్రవరిలోతానుమంత్రిగాఉన్నసమయంలో రాష్ట్రంలోని మున్సిపాలిటీలు అభివృద్ధికి రూ. 5300 కోట్లతో ఒక ప్రాజెక్టును మంజూరు చేయడం జరిగిందన్నారు. గడిచిన ఐదు సంవత్సరాల్లో గత ప్రభుత్వం అదే ప్రాజెక్టుకు కేవలం 240 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు వివరించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు కేంద్రం నుండి రావాల్సి ఉన్నా గత ప్రభుత్వం నిధులకు సంబంధించిన బిల్లులు కేంద్రానికి అందించకపోవడంతో రాష్ట్రానికి రావాల్సిన రూ.1000 కోట్ల నిధులు ఆగిపోయాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెంచిన పింఛన్లపై ముఖ్యమంత్రికి ప్రజలందరి తరపున ధన్య వాదాలు తెలియజేస్తున్నానని మంత్రి నారాయణ పేర్కొన్నారు.నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రతినెల ఒకటి నుంచి ఐదో తేదీ వరకు కూడా పింఛన్లు ఇచ్చే వారిని, అలా కాకుండా ఒకటి రెండు రోజుల్లోనే ప్రతి ఒక్క లబ్ధిదారునికి పింఛన్లు

2

అధైర్యపడవద్దు.. అండగా ఉంటా : కాకాణి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సర్వేపల్లి నియోజకవర్గం, వెంకటాచలం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మాజీ మంత్రి డా కాకాణి గోవర్ధన్ రెడ్డి.వైకాపానాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూసర్వేపల్లి నియోజకవర్గ ప్రజలు గడిచిన రెండుసార్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి విజయం అందించడంతోపాటు, ఈసారి కూడా గణనీయంగా ఓట్లువేసి, ఆదరించినవారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు.అధికారం, పదవులు శాశ్వతం కాదు,ఎప్పటికీ మీ ప్రేమ,అభిమానాలకుదూరం కాను.నేడు అధికార మదంతో రాజశేఖర్ రెడి విగ్రహాలను, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వ్యక్తులపై, ఆస్తులపై ఎవరైతే దాడులు చేస్తున్నారో వారి చేతేతిరిగి పునరుద్ధరించే రోజు ఖచ్చితంగా వస్తుందన్నారు. అన్యాయాన్ని ధైర్యంగా ఎదురుకుంటాం. ప్రతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు అండగా నిలుస్తామన్నారు.అధికారం ఉన్నా, లేకపోయినా ప్రజల మధ్య ఉండి, ప్రజలకు, వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా నిలబడుతాం. నేనంటూ ప్రజా జీవితంలో ఉన్నంతవరకు ఎవరు అధైర్య పడవద్దు,అందరికీ అండగా నిలబడుతా సర్వేపల్లి నియోజకవర్గంలోని ప్రజలు నా కుటుంబ సభ్యులు లాంటి వారు, వారికి అన్నివేళలా తోడునీడగా నిలుస్తా అని గోవర్ధన్ రెడ్డి అన్నారు ఈ సమావేశంలో మండలానికి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నెల్లూరు అభివృద్ధి నారాయణకే సొంతం :కోటంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : పెంచిన పెన్షన్లు పంపిణీ చేస్తున్న సందర్భంగా 14 వ డివిజన్ బాలాజీ నగర్ త్యాగరాజ కళ్యాణ మండపంలో మాజీ కార్పొరేటర్ వుచ్చి భువనేశ్వరి ప్రసాద్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో ఫించన్ లబ్ధిదారులతో సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ఆ ముఖ్య అతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాటను తప్పకుండా అమలు చేయడం చంద్రబాబుకే సాధ్యమని అన్నారు. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం 3000 రూపాయలు పెన్షన్ని నాలుగు వేలకు పెంచుతూ, దానినిఏప్రిల్ మాసం నుంచి అమలులోకి తెస్తూ ఈ నెలలో 4000 లకు మూడు వేల రూపాయల కలిపి7000ఇస్తున్నారని అన్నారు అదేవిధంగా దివ్యాంగుల పెన్షన్ 3000 రూపాయల నుంచి ఒకేసారి 6000 రూపాయలకు పెంచి ఇచ్చిన మాటను తూచా తప్పకుండా నిలబెట్టుకున్న వ్యక్తి చంద్రబాబు అని కోటంరెడ్డి కొనియాడారు. ఉదయం6గంటల కల్లా లబ్ధిదారుల దగ్గరికి అధికారులు వచ్చి పెన్షన్ అందిస్తారనిముఖ్యమంత్రి చంద్రబాబుతో సహామంత్రులుఎమ్మెల్యేలు క్షేత్రస్థాయి ప్రజాప్రతినిధులు అందరూఈకార్యక్రమంలోభాగస్వాములైపింఛన్దారులకు పెన్షన్లు అందిస్తారని తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి మాదిరి చంద్రబాబు నాయుడు కూరగాయల వ్యాపారం చేసినట్టు చేయడనిఎంతచెప్తే అంత ఇచ్చేస్వభావం చంద్రబాబుదని, జగన్ మాత్రం2000 పెన్షన్ ని 3000 చేస్తాననిఐదు సంవత్సరాలకి 3000 చేశాడని అన్నారు. చంద్రబాబు చెప్పిన మాటతప్పకుండా వెంటనే 4000 దివ్యాంగులకు 6000 చేశాడని కొనియాడారు. మంత్రి నారాయణని 73 వేల మెజారిటీతో గెలిపించిన నెల్లూరు ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ, పురపాలక శాఖను సమర్థవంతంగా నిర్వహించి రాష్ట్రవ్యాప్తంగా నగరాల్లో అభివృద్ధి పరుగులు పెట్టించాలంటే ఒక్క నారాయణకే సాధ్యమని కోటంరెడ్డి అన్నారు. నెల్లూరు నగరాన్ని నారాయణ నేత్రుత్వంలో చెన్నై బెంగళూరు హైదరాబాద్ లాంటి నగరాలతో పోటీపడే విధంగా అభివృద్ధి పరుగులు పెడుతుందని,ఏదైతే ఆగిపోయిన డ్రైనేజీ,త్రాగునీటి పథకాలు ,టిడ్కో ఇళ్ళుఅన్నీ కూడా త్వరలోప్రజలకు నారాయణ నాయకత్వంలో అందించ బోతున్నామని తెలియజేశారు.సభాధ్యక్షుడు ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ మాట్లాడుతూ నెల్లూరు నగర తూర్పు ప్రాంతాల్లో అభివృద్ధి మన లక్ష్యం అని తూర్పు ప్రాంతాల్లో వార్డుల్లో ఆయా ఇన్చార్జిలు, సభ్యులతో కలిసి తూర్పు ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. 14 డివిజన్లో ప్రధాన డ్రైనేజీ పంట కాలువ పూడిపోయి డ్రైనేజీపారుదల సరిగా లేక రోడ్ల మీదకి, ఇళ్లల్లోకి డ్రైనేజీ నీరు చేరుతుండడంతో ఆ సమస్యను

2

అపరిష్కృత 923 కేసులు లోక్ అదాలత్‌లో పరిష్కారం- యస్పి ఆరీఫ్ హాఫీజ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఉభయపక్షాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారాలను చేయుట కొరకు జిల్లాలో ఈనెల 29న జరిగిన నేషనల్ లోక్అదాలత్ లో 923 కేసులు పరిష్కారాలు జరిగాయి.. జిల్లా యస్పి ఆదేశాలతో జిల్లా చరిత్రలో మెరుగైన రికార్డునమోదు రాష్ట్రంలోప్రథమ స్థానంలో నిలిచిన నెల్లూరు జిల్లా అధికారులు జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ ల యొక్క పోలీస్ అధికారులు,వారి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కేసులకు సంబంధించిన కక్షిదారులను, నేషనల్ లోక్ అదాలత్ నందు ప్రవేశపెట్టగా కక్షిదారులు వారి కేసులలో రాజీలు చేసుకున్నట్లు వెల్లడించారు. సివిల్, కొన్ని క్రిమినల్, భార్యాభర్తల మధ్య కేసులు అపరిష్కృతంగా కోర్టులలోఉన్న కేసులలో కక్షిదారుల మధ్య సయోధ్య కుదిర్చిఉభయపక్షాలవారికి ఆమోద యోగ్యమైన పరిష్కారాలను తెలియజేయుట కొరకు 1987 సంవత్సరంలో లీగల్ సర్వీస్ అథారిటీవారు ఈచట్టాన్నిరూపొందించారన్నారు. నేషనల్ లోక్ అదాలత్‌లు అన్ని న్యాయస్థానాల వద్ద న్యాయ మూర్తులచే, సదరు కేసులలో సత్వర న్యాయం చేకూర్చడం కొరకు ఏర్పాటు చేయడం జరిగింది.జిల్లాలోని యస్ఐలు,సిఐలు,డియస్పిలు అన్నీ పోలీసు స్టేషన్ లలోఉండే కోర్టు సిబ్బందితీవ్రంగా శ్రమించి,ఇరు వర్గాల వారిని పిలిపించి, కౌన్సెలింగ్ ఇప్పించి మొత్తం923 కేసులను రాజీ చేయించడం జరిగినది.బాగా శ్రమించి అత్యధిక కేసులను రాజీ చేయించిన పోలీసు అధికారులకు, సిబ్బందిని జిల్లా యస్పి. అభినందించారు.

పండగ వాతావరణంలో పింఛన్ల పంపిణీకి సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

అందించేందుకు ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. గ్రామస్థాయి సర్పంచ్ నుంచి జిల్లా స్థాయి నాయకుల వరకు ప్రతి ఒక్కరూ పింఛన్ల పంపిణీలో భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికిముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు పంపిన లేఖతో పింఛన్లను పంపిణీ చేయాలని అధికారులకు సూచించారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు అందరూ వేగంగా పింఛన్లను లబ్ధిదారుల ఇంటికి చేర్చాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, డిఆర్డిఏప్రాజెక్టుడైరెక్టర్సాంబశివారెడ్డి, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, మున్సిపల్అధికారులుపాల్గొన్నారు.

కాకాణి అసత్య ఆరోపణలు మానుకో

(మొదటి పేజీ తరువాయి)

కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ వ్యాపారం ఆపివేసినట్టు పోర్ట్ యాజమాన్యం లైనర్లకు మెయిల్ కూడా పంపడం జరిగిందన్నారు. కంటైనర్ వ్యాపార్ చెన్నైకి తరలిపోవడం పోర్టు బయట పదివేల మంది, కృష్ణపట్నం పోర్టు పనిచేసే సుమారు 2000 మంది ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చుక్కేసి మాట్లాడుతున్నాడని అపహాస్యం చేస్తున్న కాకానికి వర్ధన్ రెడ్డి న్యూ చుక్క వేసుకుని కరోనా ప్యాలెస్ లో హాయిగా గతంలో దోచుకుని దాచుకున్న దానంతో హాయిగా నున్నగా ఉన్నావన్న విషయం ప్రజలకు తెలుసు అని తెలిపారు. నిరుద్యోగుల కోసం కోర్టుకు భూములు ఇచ్చిన వారి కోసం, రైతుల కోసం, యువత కోసం సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి అదాని కాళ్ళు కూడా పట్టుకుని కంటైనర్ తిరుసల్ తీసుకొని రావాలని ఉద్దేశంతోనే అదాని కాళ్ళు పట్టుకుంటానని చెప్పడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో బొగ్గు, బూడిద, మైనింగ్, గ్రావెల్, మట్టి సైతం అమ్ముకుని అక్రమ సంపాదనతో పుష్పలంగా ఉన్న కాకాని గోవర్ధన్ రెడ్డి సర్వేపల్లి ప్రజల కష్టాలు ఏనాడైనా గుర్తించావా అని ప్రశ్నించారు. చుక్క వేసుకునేది ఎవరనేది ఇటీవల కర్ణాటకలో జరిగిన రేవు పార్టీలో తెలిసిపోయిందని, మీరు అక్కడ లేకపోతే మీ కారు పాస్పోర్టు ఎలా అక్కడ ఉన్నాయన్న విషయాన్ని ప్రజలందరికీ తెలుసునని దీంతో చొక్కా వేసుకొని మాట్లాడేది ఎవరనేది అందరికీ అర్థమవుతుందని టిడిపి నాయకులు తెలిపారు. ఇప్పటికైనా మా నాయకుడు పై అసత్య ఆరోపణలు చేయడం వంటివి కాకాని గోవర్ధన్ రెడ్డి మానుకోకపోతే భవిష్యత్తులో అందుకు మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని పార్టీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మునిరెడ్డి, అక్కయ్య గారి ఏడుకొండలు, బొ లిగర్ల శ్రీనివాసులు, పల్లికొండ సీనయ్య, శోభన్ జతీష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు అభివృద్ధి నారాయణకే సొంతం :కోటంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

కమిషనర్ దృష్టికి తీసుకువచ్చి చూపించడంతో ఎనిమిది లక్షల రూపాయలకు ఆ కాలువ పూడిక తీసే దానికి టెండర్లు పిలిచారని, 14వ డివిజన్లో ఏ అభివృద్ధి పనైనా లేదా పెన్షన్లు గాని మా దృష్టికి తెస్తే త్వరితగతిన పరిష్కరిస్తామని వచ్చి తెలిపారు తెలిపారు.అనంతరం 13 డివిజన్లో అధ్యక్షుడుతానేమస్తాన్ఆధ్వర్యంలో పెన్షన్ లబ్ధిదారులతో కలిసి చంద్రబాబుచిత్రపటానికి పాలాభి షేకం చేశారు. ఈ కార్యక్రమంలో 14 డివిజన్ ప్రెసిడెంట్ పసుపులేటి మల్లికార్జున, 13 డివిజన్ ఇంచార్జ్ కాయల తిరుపతి, సుభాన్ బాషా, ఎలమందరెడ్డి, శేషయ్య నాయుడు, శ్రీకృష్ణ పావు రాలు రమేష్, సేలం మల్లి కార్జున, జలదంకి రమేష్, గౌసియా,మోహన్, బివి లక్ష్మి, సుగుణమ్మ,అఖిల్,చందు,పూజిత్,సాహిత్ రెడ్డి, శ్రీహరి, నాగార్జున,బూత్ కన్వీనర్లు,బిఎల్ ఏలుపాల్గొన్నారు.

మానవ సమాజానికి మేలచేకూర్చేదే అవయవదానం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : మానవ శరీర అవయవాలను, కణజాలాన్ని మార్చగలడం వైద్యరంగం సాధించిన విప్లవాత్మకమైన చర్య. కొన్ని శతాబ్దాల పాటు వైద్యులు, సైన్టిస్టులు జరిపిన కృషి ప్రయోగాల ఫలితమే నేటి అవయవ మార్పిడి చికిత్సలు సాఫల్యమైనయని నేత్ర,అవయవ, శరీర దాన అవగాహన సదస్సులో పాల్గొన్న అమ్మ నేత్ర, అవయవ,శరీరదాన ప్రోత్సాహకుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంజి ఈశ్వర లింగం అన్నారు. స్థానిక స్కందపురి జనార్ధన స్వామి దేవాలయం కళ్యాణ మండపంలో జరిగిన సదస్సులో పాల్గొన్న గంజి ఈశ్వర లింగం మాట్లాడుతూ దేశంలో లక్షలాదిమంది కార్నియా సమస్యతో బాధ పడుతూ కంటి చూపు లేకుండా జీవిస్తున్నారని వారికి మరణించిన వ్యక్తి యొక్క కార్నియాను తీసి అమర్చుట ద్వారా తిరిగి చూపును ప్రసాదించవచ్చని అన్నారు. వయస్సుతో నిమిత్తం లేకుండా బీపీ షుగర్ కిడ్నీ వ్యాధులు క్యాన్సర్ లాంటి వ్యాధి ఉన్న మరణించిన వ్యక్తి యొక్క కంటి కార్నియాను సేకరించి నలుగురికి కంటి వెలుగు కల్పించవచ్చు. బ్రెయిన్ డెడ్ అయి ఉన్న వ్యక్తుల నుండి గుండె,కిడ్నీ, కాలేయం, లివర్ లాంటి అవయవాలను సేకరించి అవసరం ఉన్నవారికి దానం ఇవ్వవచ్చని దీనివలన చిరంజీవులుగా మిగిలిపోవచ్చు అని తెలియజేశారు అంతేకాకుండా వైద్య విద్యార్థుల అభ్యసనం కోసం శరీర దానం చేయటం వలన పరిశోధనలకు, మందులు కనుగొనుట కొరకు, వైద్యవిద్యార్థులు శరీర అనాటమీ మీద అవగాహన కల్పించుకోవడానికి ఎంతో దోహదపడుతుందని అన్నారు చనిపోయిన మనిషి యొక్క శరీరాన్ని పూడ్చివేయటము, దహనం చేయటం లాంటి చర్యలు కాకుండా వైద్య కళాశాలలకు పరిశోధన నిమిత్తం అందిస్తే వారి బాడీ ప్రొఫెసర్లుగా మారి విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. వీటితో పాటు చర్మదానం చేయడం వలన అగ్ని ప్రమాదాల్లో గురై చర్మం కోల్పోయిన వారికి, యాసిడ్ దాడులకు గురైన అభాగ్యులకు, ప్రమాదాలలో చర్మం ఊసుపోయిన వారికి ఎంతో మేలు చేసినట్లు అవుతుందని అన్నారు. సమాజంలో రక్తదానం, నేత్రదానం,అవయవ దానం, చర్మదానం,శరీర దానం చేయటం వలన శాస్త్ర సాంకేతిక వైద్య విజ్ఞాన రంగానికి మేలు చేసిన వారమవుతామని ఈ సందర్భంగా తెలిపారు. న్యాయవాది ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ శరీర దానం చేయాలనుకున్న వ్యక్తి తన వ్యక్తిగత అంగీకారంతో పాటు కుటుంబ పరమైన అంగీకారం కూడా తీసుకోవలసి వున్నది. వైద్య విధానం రాష్ట్రాల పరిధిలో ఉన్నందువలన అవయవ దాన చట్టాలు రాష్ట్రాలను బట్టి రూపొందించుకున్నారని 18 సంవత్సరాల లోపు వారు అవయవ దానం చేయవలసి వస్తే తల్లిదండ్రుల అంగీకారం తప్పనిసరి అని అన్నారు. అదేవిధంగా శరీర దానం చేయవలసిన వ్యక్తి వీలు నామా ద్వారా గానీ తన మరణాంతరం జరగవలసిన కార్యక్రమా లను కూడా తెలియజేయవచ్చు అని తెలిపారు. అవయవ దానం చేయటం భారతదేశంలో చట్టపరమైన విషయమే అని అన్నారు. ఈ కార్యక్రమానికి ఉపాసికలు గాంధ్ల హరిప్రసాద్ అధ్యక్షత వహించారు ఆయన తన శరీరాన్ని దానం చేస్తూ

అంగీకార పత్రమును అందించడం జరిగినది. ఆయనతోపాటు షేక్ నబీషా, షేక్ అహ్మద్, చనమాల బాలాజీ తదితరులు తమ నేత్ర, అవయవ, శరీర దానాలను చేయుటకు సంసిద్ధం వ్యక్తపరిచారు. ఇప్పటి నుండి దమ్మచక్ర ఫౌండేషన్ ద్వారా అవేర్నెస్ ప్రోగ్రామ్స్, కౌన్సిలింగు క్లాసులు నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ జీవనాధార సంస్థకు నేత్ర, అవయవ,శరీర దానాలను చేసిన వారి వివరాలను అందిస్తామని ప్రముఖ జియాలజిస్టు పి శేషగిరిరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రావులకొల్లు బ్రహ్మానందం , డాక్టర్ తస్నీరు మల్లికార్జున, చనమాల కోటేశ్వరరావు, ముతకాని లక్ష్మీనారాయణ, పోకూరి కోటయ్య, షేక్ సలాం పాల్గొన్నారు.

సాహిత్యంతోనే సమాజ వికాసం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సాహిత్యంతోనే సమాజ వికాసమని విశాలాక్షి సాహిత్య మాస పత్రిక 15వ వార్షికోత్సవ సభలో సాహితీ వేత్తలు పేర్కొన్నారు. సంస్కృతి సాంప్రదాయాలు కళలకు సాహిత్యం మాత్రమే జీవం నింపుతుందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. అటువంటి ప్రయత్నం విశాలాక్షి సాహిత్య మాస పత్రిక "కృషిచేస్తుందని కొనియాడారు. ఆదివారం నగర పురమందిరంలో పత్రిక 15వ వార్షికోత్సవ వేడులకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ రచయిత విమర్శకులు ఎంవీ రామిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మానవీయ విలువలు కోల్పోతున్న దశలో ఉందనిదానికి సాహిత్యంమాత్రమేచికిత్స అందించగలదన్నారు.15 ఏళ్లుగాఅనేక విషమపరిస్థితులనుకూడా ఎదుర్కొని నిరంతరం సాహిత్యానికి ప్రాముఖ్యత నిస్తూ పత్రిక నిర్వహించడం అభినం దనీయమని అన్నారు. ప్రముఖ రచయిత్రి చిత్రకారులు శీలా సుభద్రా దేవి మాట్లాడుతూ పత్రికలు సమాజ వికాసానికి తెలుగు భాష కోసం సంస్కృతి కోసం భావితరాల కోసం కృషి చేయవలసిన అవసరం ఉందని అన్నారు.అమరావతి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎన్నో విలువల కోసం ఆశ్రమం ఇటు పత్రిక నిర్వహిస్తూ తన వంతు సమాజ బాధ్యతను భుజాన వేసుకున్న కోసూరు రత్నంను అభినందించారు. చిత్తూరు జిల్లా రచయితల సంఘం కన్వీనర్ జిల్లా అధికారి పలమనేరు బాలాజీ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో కథలు పోటీలు పెట్టి దాన్ని పత్రికలోనే కాకుండా ప్రత్యేక సంపుటిగా రికార్డు చేయటం అభినందనీయమన్నారు మంచి సాహిత్యము గెలవడానికి మంచి రచనలు చదవాలని అధ్యయనం చేయాలని సమాజం పట్ల

బాధ్యతగా మెలగాలని అలాంటి వ్యక్తులే మంచి సాహిత్యాన్ని సృష్టించగలరని పేర్కొన్నారు అనంతరం జాతి స్థాయిలో పోటీలు పెట్టి ఎంపిక చేసిన 22 సముద్రం కథలను ప్రత్యేకంగా ఎంపిక చేసిన కథలతో సముద్రం కథా సంపుటిని రచయిత ఎంవి రామిరెడ్డి ఆవిష్కరించారు తొలి ప్రతి 25 కళా సంఘాల కన్వీనర్ అమరావతి కృష్ణారెడ్డి అందుకున్నారు .ఈ కార్యక్రమంలో అమరావతి డిప్యూటీ కలెక్టర్ సువర్ణమ్మ , పత్రిక నిర్వాహకులు కోసూరు రత్నం సంపాదకుడు ఈతకోట సుబ్బా రావు ఆత్మీయ అతిథులుగా పాతూరు అన్నపూర్ణ గోవిందరాజులు సుభద్ర దేవి ఎస్వీఎం నాగ గాయత్రి దోర్నాల హరిబాబు, నెదురు మల్లి హరనాథ్ రెడ్డి తదితరులు. పాల్గొన్నారు. .ఈ కార్యక్రమంలో కథలు మినీ కథలు కవితలు చిత్రకారులకు కలిపి 82 మందికి నగదు పురస్కారాలతో బహుమతులను అందజేసి వారిని ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో పలు రాష్ట్రాల నుంచి కథకులు కూడా పాల్గొనడం విశేషం. విశాలాక్షి 2024 సాహిత్య పురస్కారాలను శీలా సుభద్ర దేవి అడిగోపుల వెంకటరత్నం, వేంపల్లి షరీఫ్ ,మంచి కంటి, చిన్ని నారాయణరావు, గంగవరపు సునీత , ఆకుల మల్లేశ్వర రావు లకు అంద చేసి సత్కరించారు.

సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన పెన్షన్ దారులు

విశాలాంధ్ర -మర్రిపాడు : సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ ఇచ్చిన హామీ మేరకు నూతన ప్రభుత్వం పెంచిన రూ. 4000 గడిచిన మూడు నెలలకు కలిపి రూ. 7000 నేడు పెన్షన్లు తీసుకుంటున్న వృద్ధులు,మహిళలు తదితర వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ మండల పరిధిలోని పాత అల్లంపాడు గ్రామం లో టీడీపీ నాయకుడు తాతి రెడ్డి వీరా రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో కలిసి ఆదివారం ఆత్మకూరు శాసనసభ్యులు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,చిత్రపటానికి పాలాభిషేకం, కేక్ కట్ చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకుడు వీరారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెన్షన్ తీసుకుంటున్న వారికి ఇచ్చిన మాట ప్రకారం మాట నిలబెట్టుకోవడం జరిగిందన్నారు.ఇక చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రం, అభివృద్ధి, సంక్షేమ బాటలో పయనిస్తుందని,అలాగే మంత్రి ఆనం ఆత్మకూరు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడానికి కంకణం కట్టుకున్నారని చెప్పారు.ప్రతి ఒక్కరు ప్రజా ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని అన్నారు.అలాగే నేడు మంత్రి ఆనం మర్రిపాడు, డీసీపల్లి లో పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో పాల్గొని పెన్షన్ కానుక అందజేస్తారని అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు తాతి రెడ్డి కృష్ణా రెడ్డి, గూడాల శ్రీనివాసులు, మస్తాన్ రెడ్డి, రమేష్ రెడ్డి, మురళి రెడ్డి టీడీపీ కార్యకర్తలు,పెన్షన్ దారులు పాల్గొన్నారు.

ఇంటి వద్దనే పింఛన్లు పంపిణీ చేయాలి : ఎమ్మెల్యే కాకర్ల సురేష్

విశాలాంధ్ర-ఉదయగిరి: నియోజకవర్గంలో వితంతు వికలాంగ వృద్ధాప్య పింఛన్ల పంపిణీ పారదర్శకంగా జరగాలని వింజమూరు మండల పరిధిలోని ఉమ్మల చెరువు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో నియోజకవర్గం చెందిన మాజీ ఎమ్మెల్యేలు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కంభం విజయరామి రెడ్డి వంటేరు వేణుగోపాల్ రెడ్డి, మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవి రెడ్డి ప్రచార కార్యదర్శి శాంత కుమారి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల బాబు యాదవ్ లతో కలిసి స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఎనిమిది మండలాల ఎంపీడీవో నియోజకవర్గంలోని కూటమి నాయకులందరితో ఆదివారం టెలిఫోన్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన వెంటనే ఐదు హామీలపై మొదటి సంతకం చేశారని వాటిలో ఒకటి పింఛన్ పెంపుదల అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొలువుదీరిన తరువాత ఇచ్చిన మాటకు కట్టుబడి 7000 రూపాయలు పింఛన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కనుక సచివాలయ సిబ్బందితో కలిసి పట్టణాలు గ్రామాలలో స్థానిక కూటమి నాయకులు పింఛన్ దారుల గడప వద్దనే పింఛన్లు పంపిణీ చేయాలని తెలిపారు. ఉదయం 6 గంటలకే పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టి సాయంత్రం లోపల 100% పూర్తి చేయాలని తెలిపారు. పింఛన్లు పంపిణీ పారదర్శకంగా జరగాలన్నారు. నాయకులందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన పార్టీ కార్యాలయానికి తెలియపరచాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉదయం 6 గంటలకే మంగళగిరి నియోజకవర్గంలోని పెనుమాక గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రతి నాయకుడు నుండి కార్యకర్త వరకు పింఛన్ల పంపిణీలో పాల్గొని పింఛన్లు పంపిణీ చేయాలని తెలిపారు. అదేవిధంగా లబ్ధిదారులకు పెంచిన పింఛన్లపై వివరించాలన్నారు. 3000 నుండి 4 వేల పింఛన్ ను మరియు గత మూడు నెలల బకాయిలతో కలిపి మొత్తం 7000 ఇవ్వడం జరుగుతుందని తెలియజేయాలన్నారురాష్ట్ర ప్రభుత్వం లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ ఇచ్చిన మాటకు కట్టుబడి పెద్దన్నగా అవ్వ తాతలకు అక్క చెల్లెమ్మలకు అన్నదమ్ములకు భరోసాగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిలుస్తారని తెలిపారు. మొదటిగా వింజమూరు మండలం గుండుమడగల గ్రామం నుండి పింఛన్ పంపిణీ ప్రారంభించి 8 మండలాల పింఛన్ పంపిణీలో పాల్గొంటానని ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ తెలిపారు. కనుక సచివాలయ సిబ్బంది అందరూ గ్రామ నాయకులు మండల నాయకులు కూటమి నాయకులు ఒక పండుగ వాతావరణంలో గడప గడపకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేయాలని ఎమ్మెల్యే టెలిఫోన్ కాన్ఫరెన్స్ లో తెలియజేశారు.

కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలను పరిష్కరించండి

సీఎంను కలిసిన ప్రభుత్వ కాంట్రాక్ట్ అధ్యాపకుల జేఏసీ నేతలు



విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : ప్రభుత్వ కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ కాంట్రాక్టు లెక్చరర్ల జేఏసీ రాష్ట్ర కో చైర్మన్ కల్లూరు శ్రీనివాసులు, చైర్మన్ కుమ్మర గుంట సురేష్ కోరారు. శనివారం రాత్రి మంగళగిరిలో వారు సీఎం చంద్రబాబును కలిసి కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. తొలుత చంద్రబాబును అభినందిస్తూ పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు షెడ్యూల్ విడుదల కావడంతో కాంట్రాక్టు లెక్చరర్ల క్రమబద్ధీకరణ ప్రక్రియ నిలిచిపోయిందని వారు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం స్పందించి క్రమబద్ధీకరణ ప్రక్రియను పూర్తిచేసి జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల కాంట్రాక్టు లెక్చరర్ల సర్వీసు రెగ్యులర్ చేయాలని కోరారు. 2024-25 సంవత్సరానికి కాంట్రాక్టు లెక్చరర్ల సేవలకు సంబంధించి మే నెల ఒకటో తేదీ నుంచి 12 నెలల కాలానికి రెన్యువల్ ఉత్తర్వులు ఇప్పటికీ ఇవ్వలేదని వారు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఉత్తర్వుల విడుదలలో జాప్యం వలన రెండు నెలలుగా కాంట్రాక్ట్ అధ్యాపకులకు వేతనాలు అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రెన్యువల్ ఉత్తర్వులు విడుదల చేయించాలని వారు సీఎంను కోరారు. వారి అభ్యర్థనను ఆలకించిన సీఎం చంద్రబాబు కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఎడిసి రవీంద్రా రెడ్డి పదవీ విరమణ

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు ఆర్టీసీ డిపో లో ఎడిసిగా పనిచెస్తున్న డేగా రవీంద్రారెడ్డి పదవీ విరమణ సందర్భంగా ఆదివారం రాపూరు డిపోలో నేష నల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిపో సెక్రటరీ ఏ.వి. రమణయ్య అధ్యక్షతన డేగా రవీంద్రారెడ్డి ఎడిసి ఉద్యోగ విరమణ సన్మాన సభ జరిగింది. ఈ సభను ఉద్దేశించి ఎంవి రమణయ్య మాట్లాడుతూ రవీంద్ర రెడ్డి 37సం.లు సర్వీస్ చేసి ఎలాంటి రిమార్క్ లేకుండ తన విధులు నిర్వహించడ ని అందరితో కలసి మెలసి పనిచేసి అధికారుల మన్ననలు పొందినాడని అన్నారు. ఈ సభను ఉద్దేశించి భా స్కర్ మాట్లాడుతూ రవీంద్ర రెడ్డి వృత్తి పట్ల అంకిత భావంతో పని చేసాడని ఇతనిని అందరు ఆదర్శం గా తీసుకోవాలని కొనిఅడినారు. ఈ సభను ఉద్దేశించి ఎస్టిఐ అహ్మద్ ఆఫీస్ సూపర్నెంట్ శ్రీనివాసులు ఎంసి నాగేశ్వరావు సెక్యూరిటీ ఇంచార్జి డిఎస్ రెడ్డి ,గ్యారేజి సెక్రటరీ కె. సుధాకర్ జనార్దన్ మాట్లాడారు. ఈ సభకు అధిక సంఖ్యలో ఉద్యోగులు, వారి బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కండలేరులో చేపల వేట నిషేదం-కె సురేష్ బాబు

విశాలాంధ్ర - రాపూరు : రాపూరుమండలంలోని కండలేరు జలాశయంలో జూలై 1 నుండి చెపల వేటను నిషేదిస్తున్నామని మత్స్యశాఖ సహాయక పరి శీలకులు కె.సురేష్ బాబు తెలియజేసారు.ఈ సందర్భంగా అయన తెలియ జేస్తూ జూలై 1 వ తేది నుండి ఆగస్టు 31 వ తెదివరకు నిషేదం కోని సాగుతుందన్నారు. ఈ రెండు నెలలు సమయంలో తల్లి చెప గుడ్లు పెడు తుందని, చెపల ఉత్పత్తి పెరగడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని తెలి పారు. నిబం ధనలను అతిక్ర మించి ఎవరైనా చెంపలు వేట చెస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

నేడు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్న ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్ర మంలో ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరరావు పాల్గొననున్నారు పెంచిన సామా జిక పింఛన్లను ఒకటవ తేదీ సాయంత్రానికల్లా అర్హులందరికీ ఇంటి వద్దకే వెళ్లి అందించాలని ఆయన ఈ సందర్భంగా సిబ్బందిని ఆదేశించారు. చంద్రబాబు మాట ఇచ్చిన ప్రకారం ఒకటో తేదీ 7వేల పింఛన్లను వికలాంగులకు 9000 రూపాయలను పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు వివరించారు.

కర్లపాలెం నిర్వాసితుల ఇండ్లను, రీ సర్వేచేసి నష్ట పరిహారం చెల్లించాలి

సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నరసింహారావు

విశాలాంధ్ర -గుడ్లూరు: మండలంలోని రామాయ పట్నం పోర్టు పరిధిలోని కర్ల పాలెం గ్రామస్తులకు, నిర్మాణ వ్యయం పెరిగినందున, మరలా ఇండ్లకు రీ సర్వే చేయాలని, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింగరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నాడు, గ్రామ సర్పంచ్ చాపల రమణయ్య అధ్యక్షతన కర్లపాలెంలో, గ్రామ సభ జరిగింది. ఈ సభలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ . నరసింహారావు మాట్లాడుతూ పోర్టు కోసం మత్యకారులు, సర్వస్వం కోల్పోయి, నిరాశ్రయులైన, వారిని ఆడుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని, ప్రభుత్వ అధికారుల తీరుపై ఆయన మండి పడ్డారు. రాష్ట్రంలో దేశంలో పోర్టులన్ని ప్రవేటు వ్యక్తులకు అదానీ అంబానిలకు కట్ట బెడుతున్నారన్నారు. వారి చేతుల్లోకి వెళ్లిన తరువాత, నిర్వాసితులను, పట్టించుకొనే వారే లేరని, ఆయన అన్నారు. సమస్య పరిష్కారం కావా లంటే, పోరాటమే ఏకైక మార్గం అని ఆయన అన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోగుల శీనయ్య మాట్లాడుతూ, కార్లపాలెం నిర్వాసితులకు,వేట కోసం, జెట్టి ఏర్పాటు చేయాలని, 18సంవత్స రాలు దాటిన వారందరికీ, 2024సంవత్సరం ప్రాతి పదికగా నిర్ణయించి ప్యాకేజీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సర్వే నెంబర్ 1లో ఉన్న 18.50సెంట్లు శివాయి భూమికి నష్టపరిహారం చెల్లించాలని, కరువు భృతి చెల్లించాలని, 14మంది ఆడ బిడ్డలకు శాంక్షను అయిన ప్యాకేజీ వెంటనే ఇవ్వాలని చదువు కున్న వారందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని, వెంటనే ఇండ్ల స్థలాలు కేటాయిం చాలని, సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నూతలపాటి వెంకటేశ్వర్లు, సురేంద్ర, చాపల మణి, శ్రీను, ఏడుకొండలు, చిన రమణయ్య, రాజేంద్ర, మీరయ్య,సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్త మృతి..అంత్యక్రియలకు అర్థిక సహాయం

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మండలంలోని గోనుపల్లి గ్రామంలోని ఎగువసంగంలో టీడీపీ కార్యకర్త చల్లా గురవయ్య అకాల మరణం చెందారు. గోనుపల్లి టీడీపీ యువ నాయకుడు ఈగ రా జారెడ్డి వారి కుటుంబ సభ్యులను పరమార్చించి అంత్యక్రియలకుకి ఆర్థిక సహాయంగా రూ.5000 ఇచ్చి వారి కుటుంబసభ్యులకు దైర్యం చెప్పి ఓదార్చారు.

పదవి విరమణ సభలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్

విశాలాంధ్ర -వరికుంటపాడు : మండలంలోని తిమ్మారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న ఉపాధ్యాయులు వెంకటసుబ్బయ్య పదవి విరమణ కార్యక్రమానికి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్,మాజీ ఎమ్మెల్యే కంభం విజయ రామిరెడ్డి పాల్గొన్నారు. ఉపాధ్యాయుడు వెంకటసుబ్బయ్యను మాజీ, తాజా శాసనసభ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు ఎమ్మెల్యే ని మాజీ ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పది అని చిన్న స్థాయి నుంచి ఉన్నత శిఖరాలకు ఎదగాలి అంటే ఉపాధ్యాయులు పాత్ర ఎంతో కీలకమని ఆయన అన్నారు. కాబట్టి విద్యార్థులు ఉపాధ్యాయుల సలహాలను సూచనలను తూచా తప్పకుండా పాటించి ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆయన సూచించారు. అలాగే మన రాష్ట్రంలో సమర్థవంతమైన నాయకత్వం అధికారంలోకి వచ్చిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలలో ఐదు పథకాలు పై సంతకాలు చేశారు అన్నారు. జూలై 1వ తేదీ నుంచి అర్హులైన ప్రతి ఒక్కరికి వృద్ధాప్య పెన్షన్ 4000 ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇంకా కూడ ఇచ్చిన హామీలను పరిశీలించి అన్ని పథకాలను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి సుంకర అంజనాద్రి, మాజీ ఎంపీపీ సుంకర వెంకటాద్రి, మండల కన్వీనర్ చంద్ర మధుసూదనరావు, మాజీ మండల కన్వీనర్ చంద్ర వెంకయ్య, తెలుగు యువత అధ్యక్షులు ముజ్జే లక్ష్మి నారాయణ, బిసి సెల్ అధ్యక్షలు కొండలరావు యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు లాభాన్, టిడిపి నాయకులు పేరం సుధాకర్ రెడ్డి, మార్నేని రామకృష్ణ,మాల కొండారెడ్డి,మాధవ, ఎంఈఓ షావుద్దీన్, జనసేన మండల అధ్యక్షులు పటాన్ రసూల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మానసా దేవి బ్రహ్మోత్సవాల్లో మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి

విశాలాంధ్ర-వరికుంటపాడు ఉదయగిరి మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి వరికుంటపాడు మండలంలోని తూర్పు రొంపి దొడ్ల గ్రామంలో వెలసి ఉన్న శ్రీ మానసా దేవి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ చల్లా తిరుపతయ్య, గ్రామ సర్పంచ్ కూండ్ల నాగేశ్వరి లక్ష్మీ నరసయ్య, చల్లా గాంధీ, చల్ల మల్లికార్జున్, కూండ్ల నరసింహారావు, మాలకొండ రాయుడు, చల్లా వెంగయ్య లు విజయరామిరెడ్డికి ఘన స్వాగతం పలికి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కంటి వ్యాధులపై అవగాహన అవసరం : డాక్టర్ బీరం రాజేంద్రనాథ్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:కంటి వ్యాధులపై జాగ్రత్త తీసుకోవాల్సిన అవసరం ఉందని డాక్టర్ బీరం రాజేంద్ర నాథ్ రెడ్డి అన్నారు. ఆదివారం,స్మార్ట్ విజన్ ఐ హాస్పిటల్ అండ్ లేజర్ సెంటర్ వారి సౌజన్యంతో కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన కంటి వ్యాధులపై అవగాహన కల్పిస్తూ మారిన పరిస్థితుల్లో చిన్నతనం నుండి వివిధ కారణాలవల్ల కంటి జబ్బులు వస్తున్నాయని ఆయన అన్నారు. వాటిపై అవగాహన పెంచుకొని వ్యాధి నిరోధానికి కృషి చేయాలి అన్నా రు. సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్నట్లు మానవ అవయాలలో కళ్ళు ముఖ్యమైన పాత్ర వహిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. చిన్నతనం నుండే అవగాహన పెంచడంతో పాటు వ్యాధి నిరోధానికి కృషి చేయాల్సిన బాధ్యత పల్లెల్లో ప్రధమ చికిత్స నిర్వహిస్తున్న పీ.హెచ్.పి లు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, డాక్టర్లపై ఉందని అన్నారు. వ్యాధులు నివారణ పై వీడియో ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శన నిర్వహించారు. ఈ సమావేశానికి పీ.హెచ్.పీ జిల్లా అధ్యక్షుడు శాఖ వరపు వేణుగోపాల్ అధ్యక్షత వహించారు.నారాయణ వైద్యశాల ఏజియంభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ సుదీర్ఘకాలంనుంచిపీఎంపీఅసోసియేషన్ కు తనకు అనుబంధం ఉందని, గ్రామాల్లో, పట్టణాల్లో ప్రతిచోట కూడా ముందు వైద్యం చేసేది పీఎంపీ లేనని ఆయన ప్రశంసించారు. మారుతున్న కాలంతో పాటు. వైద్య విధానంలోనే మార్పులను అభ్యసించి పీఎంపీలు ముందుకు వెళుతున్నారని ఆయన అభినందించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖసర్వేలైన్స్ ఆఫీసర్ డాక్టర్ సింగంశెట్టి భాస్కర్ మాట్లాడుతూ పీ.హెచ్.పీ సభ్యులు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రాథమిక వైద్యసేవలుఅందిస్తూక్లిష్టతరమైనటువంటి కేసులను దగ్గరలోని పి.హెచ్.సి,జిజిహెచ్ లకు పంపించాలని, ఎవరు కూడా పేరుకు ముందు డాక్టర్ అని, పేరు తర్వాత డిగ్రీలను పోలిన విధంగా మీ అసోసియేషన్ పేరుని రాసుకోవద్దని, హాస్పిటల్, నర్సింగ్ హెూమ్, క్లినిక్, ప్రజా వైద్యశాల లాంటి పేరుతో బోర్డులు రాసుకో కూడదని, మీరు ప్రధమ చికిత్స చేస్తున్నారు కాబట్టి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ గాని, ప్రధమ చికిత్సలయం గాని రాసుకోవచ్చుఅని,జిల్లాలో ఉన్నటువంటి సభ్యులందరూ కూడా ప్రభుత్వం నిర్వహించే ఆరోగ్య సంక్షేమ కార్యక్రమాల్లో స్వచ్ఛందంగాపాల్గొనివిజయవంతంచేయాలనికోరినారు. ఈకార్యక్రమంలో పి.హెచ్.పి గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్ న్యాయ సలహాదారు పి రమాదేవి ప్రధాన కార్యదర్శి గోరంట్ల శేషయ్య కోశాధికారి దేవరకొండ శ్రీనివాసులు, జిల్లా నలుమూలల నుంచి 250 మంది సభ్యులు పాల్గొని కంటి వ్యాధులపఅవగాహనకల్పించుకున్నారు.

కరుణించమ్మా... కాపాడమ్మా.

కుంకుమ పూజలో విరివిగా మహిళా భక్తులు

విశాలాంధ్ర-వరికుంటపాడు : వరికుంటపాడు మండల పరిధిలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో వెలసి ఉన్నటువంటి మానసా దేవి అమ్మవారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. చివరి రోజు ఆదివారం ఉద యం నుండి వాల్మీకిపూజ ,సహస్రనామార్చన, కుంకుమ పూజ, పొంగళ్ళు, మహా నివేదన వంటి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ బ్రహ్మో త్సవాలు చల్లా వంశస్థులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. నాలుగు ఐదు రాష్ట్రాలలో ఉండేటువంటి చల్లా వంశస్థులు అందరూ అక్కడికి చేరుకొని బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కరుణించమ్మా కాపాడమ్మా అంటూ అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. మధ్యాహ్నం గ్రామంలోని ప్రతి ఒక్కరూ అమ్మవారికి పొంగళ్ళు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయం వద్దకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అమ్మవారిని భారీ గజమాలలు పూలతో సుందరంగా అలంకరించి బాజాభజంత్రీలు బాణసంచా పేలుళ్ల మధ్య గ్రామంలోని పురవీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవాలను తిలకించేందుకు ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు వచ్చి అమ్మవారి దర్శన భాగ్యం పొందారు. ఈ కార్యక్రమంలో చల్లా వంశస్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఆలయాన్ని పలు రకాల విద్యుత్ దీపాలతోనూ పలు రకాల పుష్పాలతోనూ ప్రత్యేకంగా అలంకరించారు.

ధ్యానం మానసిక వికాసానికి మూలం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణం లోని కోటు కాంప్లెక్స్ లో గల గౌతమ బుద్ధ పిరమిడ్ నందు ఒకరోజు ధ్యాన శిక్షణ తరగతులు రోషిని రమణయ్య వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ పిరమిడ్ మాస్టర్ పద్మావతి మేడం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నోటిలోని మౌనం మనసులోని శూన్యం దాని పేరే ధ్యానం అని, మాటల్లోని ఎరుక మాటలోని సత్యం దాని పేరే జ్ఞానమని, చేతు లోని న్యాయం, చేతిలోని వినయం దారి పేరే ధర్మమని, ఆత్మలోని శాంతం, ఆత్మలోనే ఆ భయం దాని పేరే మోక్షము అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మనిషి యొక్క జీవితం నీటి బుడగ లాంటిదని దానిని అవగాహనలో ఉంచుకొని జీవితం కొరకు కొనసాగించుకోవాలని ఆమె చెప్పారు. నా ధ్యాన జీవితములో ఎన్నో ధ్యాన అనుభవాలు చూసుకున్నానని కొన్నానని దానిలో మచ్చుకి నేను చదువుకునే రోజులలో అన్ని సబ్జెక్టులలో నాకు నూటికి నూరు మార్కులు వచ్చేవి ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు.నేను డాక్టర్ వత్తి చదవకపోయినా, చేయకపోయినా మనిషిలోని ఈ అవయవం బాగు లేదో నేను కచ్చితంగా చెప్పగలను ఆమె వివరించారు. నాకు ఈ యొక్క అద్భుతం ధ్యానం ద్వారానే లభించిందని చెప్పారు. వృక్షో రక్షతి రక్షితః అని వాటిని కాపాడినట్లయితే అవి మనలను రక్షిస్తాయని కనుక వాటిని ప్రేమించాలని వివరించారు. వాటికి విషెస్ తెలిపించారు. ఏది జరిగిన నీ వాస్తవాలకు నీవే సృష్టికర్తవని సృష్టిని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని తెలిపారు. మనం ఏదైనా పంచితే అది తిరిగి మనకి రెండింతలుగా వస్తుందని ఆమె చెప్పారు. పంచితే పెంచబడుతుంది దాచుకుంటే దోచుకోపడుతుందని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. మనము సత్యంతో కూడుకొని ఏ పని అయినా చేసినట్లయితే అది వెయ్యిరెట్లు జరుగుతుందని ఆమె వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వ మతాల సారం ఒకటేనని, యోగేశ్వరులంతా చేసింది ధ్యానం ఒకటేనని వివరించారు. ధ్యానం ద్వారా అభివృద్ధి చెందేకుంది ఎదిగే కొద్ది వదుకుతూ ఉండాలని ఆమె అన్నారు. పకృతి పట్ల, అమ్మ పట్ల ప్రతి ఒక్కరు ఆత్మయతంగా ఉండాలని వివరించారు. ఈ శరీరం ఉన్నంతవరకే మనం చేయవలసిన అన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలు నెరవేర్చుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ భగవద్గీత శ్లోకాల ద్వారా ధ్యానులందరినీ ఉత్తేజపరిచారు. మనిషి జీవితంలోతప్పక భగవద్గీత శ్లోకాలను నేర్చుకోవాలని ధ్యానులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పిరమిడ్మాస్టర్ వెంకటేశ్వర్లు, బాలకోటయ్య, రాజారెడ్డి, రమేష్, పద్మ, రెడ్డి, రమణయ్య, సుధాకర్, కృష్ణారావు తదితరులు సీనియర్ మాస్టర్లు, ధ్యానులు. పాల్గొన్నారు

అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం పొంగళ్ళు

విశాలాంధ్ర- మనుబోలు : మనుబోలు కోదండ రామాపురం దేవాంగులు వీధిలో వెలసి ఉన్న శ్రీ పోలేరమ్మ అమ్మవారికి ఆదివారం పంచామృతాలతో అభిషేకం పొంగళ్ళు కార్యక్రమం నిర్వహించబడినది ఇందులో భాగంగా పోలేరమ్మ అమ్మవారికి నవావరణ పూజ దేవి ఖడ్గమాలార్చన కుంకుమార్చన నిర్వహించబడ్డాయి భక్తులందరూ ఈ కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది ఉభయ దాతలుగా పసుపులేటి శ్రీనివాసులు విజయలక్ష్మి వ్యవహరించారు.